

'సెక్స్!'

నిజంగా, ఆకలికన్నా... మనిషికి, తట్టుకోలేని భయంకరమైనది సె
కదూ?'' తన పక్కకు చేరిన సుబ్బారావు మెడపై చేయివేస్తు
అంది వనిత—

"అందుకే గదా! నా భార్యని కూడా, ఈ రా
ఇంట్లో వదిలి మరీ, నీ వద్దకు వచ్చింది—''

ఆమె పెదవులపై చూపుడువేలిత
రాస్తూ అన్నాడు సుబ్బారావు.

పదినిమిషాల క్రితం సుబ్బారావు వస్తూ తె
బిరియానీతో కడుపునింపుకున్న వనిత, "మీ
చెప్పే మగాళ్ళంటే నాకెంతో ఇష్టం'' అంట
అతనివేపుగా ఒత్తిగిలింది.

ఆ ప్రయత్నానికి... చిన్నగా మూలిగింది
మలక మంచం—

యజమానురాలితోబాటే, ఎంతోమంది మ
శ్రమ భరించిన వేదాంతి అది—

ప్రతీ మగాడూ చెప్పిన 'నీవిచ్చేపాటి సు
కూడా, నా భార్య ఇవ్వదు. అందుకే
వద్దకొచ్చాను' లాంటి వెర్రి డైలాగులు విని,
తల పండిపోయిన మంచం అది.

వనిత ఎన్ని రాత్రులు వ్యభిచరించిందో మం

# పతిత

ఇందూరి శ్రీకాంత్ రావు

వివరించగల్గితే— ఆమె ఎన్ని పూటలు ఆకలితో పడుకుందో, ఎన్నిసార్లు మాసిపోయిన సత్తుగ్లాసుతో కేవలం మంచినీళ్ళు తాగి కడుపు నింపుకుందో, రంగువెలిసిన ఆ తాటాకు గదిలోని కుండ నడిగితే చెబుతుంది.

వనిత!

ఇరవైనాల్గు సం.ల ఒంటరి అమ్మాయి.

చదువుకుంటూ చెడిపోయిన కుమారి.

బ్రతకడం అంటే, ఇరవైనాలుగ్గంటలను గడిపేయడమనుకునే పతిత.

ఇలాంటి సుబ్బారావులూ, శేఖర్‌లూ ఎందరో, భార్యలకి మానసికంగా, శారీరకంగా ద్రోహం చేస్తూ ఆమెతో పడుకుని వెళ్తుంటారు. దానివల్ల వారికి కాదుగానీ, తనకు మాత్రం డబ్బు వస్తుందని తెలుసు. వ్యభిచారంలో లక్షలు సంపాదించినవారు లేరన్నది వనితకి తెల్సిన విషయం. 'ఇంత కావాలి' అని కాక, 'ఎంతో కొంత' అన్న, పద్ధతిలో ఉండడం వల్ల వారానికి ఆరుపూటలు కడుపునిండా తినగల్గేది. అన్నిటికీ అడక్కుండానే ఎక్కువరేట్లిచ్చే జనం, వ్యభిచారానికి మాత్రం రేటెందుకు పెంచరో ఆమెకి తెలియదు. తెలిసిందల్లా ఒక్కటే... చచ్చేదాకా మాత్రం బ్రతకాలని!

"నిన్ను చూస్తుంటే జాలేస్తోంది" ఆమె కడుపుపై చూపుడు వేలితో రాస్తూ సుబ్బారావన్నాడు.

"ఎందుకు?" అతని కాస్త పెరిగిన గెడ్డాన్ని నిమురుతూ, ఆశ్చర్యంగా అడిగింది వనిత.

"ఇంత అందమైన నువ్వు, వ్యభిచారంలోకి ఎలా వచ్చావూ? అని—"

నిర్లిప్తంగా నవ్విన వనిత చెప్పింది "పిరికివాడైన ఓ మానసిక కొజ్జావల్ల!" అని.

"మానసిక కొజ్జావా?" ఘాటైన పదం విన్నట్టు మొహం పెట్టాడు సుబ్బారావు.

"ఆ! వాడికంతకన్నా మంచిపేరు నాకు తెలీదు. నేను ఇంటర్ చదివేరోజుల్లో పరిచయమయ్యాడు. అప్పుడు నేను మా అమ్మా, నాన్న, చెల్లెలు, తమ్ముడితో హాయిగా ఉండేదాన్ని. అభ్యుదయ భావాలున్న నాన్న, నాకిచ్చిన స్వేచ్ఛని, నేనే దుర్వినియోగం చేసాను. నన్ను ప్రాణంలా చూసుకున్న నా వాళ్ళకి ద్రోహం చేసాను."

వనిత కళ్ళలోని తడిని సూటిగా చూసాడు సుబ్బారావు. 'ఒళ్ళు అద్దెకిచ్చుకునే వారికి కూడా కథలు, కన్నీళ్ళూ ఉంటాయా?'— అయితే సుబ్బారావులోని క్యూరియాసిటీకి కారణం ఆమె బాధని అర్థం చేసుకోవాలని కాదు... 'ఆమె ఈ పరిస్థితికి కారణమేమిటో తెల్సుకుని, దాన్ని వార్తగా స్నేహితులకు చెప్పాల'ని. దిగజారిన మనిషి ఆలోచనకి ఉదాహరణలా ఉన్నాడు సుబ్బారావు.

"నేను ఇంటర్‌లో చేరిన మూన్నెల్లకి ఒకే క్లాస్ పేరుతో పరిచయమయ్యాడా కొజ్జా. స్నేహం పేరుతో దగ్గరయ్యాడు. నా స్నేహితురాలి పేరు చెప్పి, ప్రతీ సాయంత్రం ఇంట్లోంచి వచ్చి అతనితో పార్క్‌కెళ్ళేదాన్ని. ఇంట్లో నా వయసులోని మగవారు లేకపోవడమో, అతని మాటతీరో తెలీదుగానీ నేనతన్ని నమ్మాను. గొర్రె కసాయివాడినే నమ్ముతుంది గదా! మొదటి సం. భౌతికంగానే దగ్గరైనవాళ్ళం... రెండో సం.లో శారీరకంగా, మానసికంగా దగ్గరయ్యాం. జీవితాంతం ప్రాణంలో ప్రాణంగా తోడుంటానని ప్రమాణం చేసిన సాటి మనిషిని నమ్మి... కాలాన్నీ, మనసునీ, చివరకు శరీరాన్నీ అర్పించుకోడం తప్పని అప్పుడు నేననుకోలేదు.

అతన్ని నమ్మడం నా తెలివి తక్కువ తనమో, నేను నమ్మేలా కబుర్లు చెప్పడం అతని తెలివో నాకు తెలియదు. రెండో సం. చివరిరోజున వారంలోగా తల్లి, తండ్రులతో, మా ఇంటికొచ్చి మా వాళ్ళతో మాట్లాడి పెళ్ళి చేసుకుంటానన్నాడు. మళ్ళీ నమ్మాను. మూడు నెలలు దాటినా రాలేదు. నమ్మిన ఆడదాన్ని మోసగించడం కన్నా పెద్ద హాబీ మగవాడికింకొకటి లేదని నాకప్పుడర్థమైంది. ఇక దాయలేక నేనే— అమ్మా, నాన్నకీ విషయం చెప్పాను. ఉగ్రుడైన నాన్న నన్ను బాగా కొట్టారు. చాలా హాయనిపించింది. ఆ తర్వాత నాన్న ఆ ఊరువెళ్ళాడు. మోసగించాలనే ఉద్దేశ్యం ఉన్న ప్రతీ మగాడి డైలాగే అతను చెప్పాడు. కన్నీళ్ళతో వచ్చారు నాన్న. ఎలా తెల్సిందో వీధంతా తెల్సిందీ గొప్ప విషయం. మనుషులు కాకులయ్యారు. నేచేసిన పాపానికి... నా వాళ్ళని 'కావు, కావు'మంటూ పొడవడం ప్రారంభించారు. నాలో చెప్పలేని విరక్తి బయలుదేరింది. ఇల్లు విడిచేసాను."

"ఇల్లు విడిచేసావా?" సంభ్రమంగా అడిగాడు వింటున్న సుబ్బారావు.

"ఆ! వారి క్షోభని చూస్తూ నే తట్టుకోలేను. వారైనా సుఖంగా ఉండాలి కనుక తప్పలేదు. బయటికొచ్చాక చావాలంటే ధైర్యం చాలలేదు. బ్రతకాలంటే మార్గం దొరకలేదు. నాకు తగిలిన ప్రతీ మగాడూ నా పాలిట కీచకుడే అయ్యాడు. ఆడదానికీ, మగవాడికీ మధ్యలో 'సెక్స్' తప్ప మరే సంబంధం లేదన్పించేలా ప్రవర్తించారు. నాలో తెగింపు వచ్చేసింది. ఈ రోజుల్లో కొందరు మగాళ్ళు కేవలం నల్గురిని కొట్టి గూండాలై బ్రతికినట్టే, ఆడదాన్నైన నేను వ్యభిచారం ప్రారంభించాను. గూండాయిజమ్‌లో వాడి 'కలేజా'కి లొంగితే, వ్యభిచారంలో నా శరీరానికి లొంగదీసుకున్నాను. గూండాలతో నాకూ, నాతో గూండాలకీ అవసరం. వారికన్నా నాది క్రిందిస్థాయి మాత్రం కాదనుకుంటున్నాను. అయితే నాకర్థంకానిది ఒక్కటే 'వ్యభిచారం సమాజానికి పట్టిన చీడపురుగు అనరిచే డాంబిక మేధావులంతా, ఈ మగవాడి మోసగుణాన్నెందుకు రాచపుండనరూ? అని—"

ఊపిరాడలేదు సుబ్బారావుకి. ఇలాంటి వనితలకి చదువచ్చితే ఎలా మాట్లాడ్తారో తెలిసినట్టయింది.

"నా గురించి చెప్పి, బోరు కొట్టించావా?" మాట్లాడని సుబ్బారావుని ఎదకేసి హత్తుకుంటూ అడిగింది వనిత. ఆమె సిన్సియారిటీని వాడుకున్నాడతను. 'నీ బాధలతో నా మనసు బాధగా అయింది' అన్న పేరుతో, ఆమెని వశీకరించుకున్నాడు. ఇష్టం లేకపోయినా, నీరసం, బాధలు కల్గినా, 'తన కథని విన్నాడ'న్న కృతజ్ఞతతో అతన్ని పూర్తిగా సంతృప్తి పరిచింది.

తెల్లవారేక వెళ్లేముందు, 'నీ కథకి నీపై జాలిగా ఉన్నా, ప్రస్తుతం నా దగ్గరెక్కువ డబ్బు లేదు'— అని, ముప్పై రూపాయలిచ్చాడు.

మాట్లాడ్డం అలవాటులేని వనిత, మౌనంగా

తీసుకుంది. అప్పుడు బాధనిపించలేదుగానీ, ఆ తర్వాత గంటకే వచ్చిన ఇంటి ఓనర్ 'పాతబాకీకి వడ్డీ' పేరుతో అవి బలవంతాన లాక్కెళ్ళినపుడు విపరీతంగా బాధన్పించింది. ఆకలౌతున్న కడుపుని చేత్తో పట్టుకుని బాధపడింది. మధ్యాహ్నమయ్యేసరికి ఆకలి ఏడ్పించింది. వెక్కిళ్ళు పెట్టించింది. వెక్కి, వెక్కి ఏడ్పించింది. పిచ్చిదాన్ని చేసింది. సుబ్బారావు సానుభూతి మాటలు కడుపు నింపలేక పోయాయి.

నీళ్ళు తాగడానికి కూడా శక్తిలేక, నేలపై పడుకుండిపోయింది.

వాసన!

గదంతా వాసన!!

ఆకలి వాసన!! తట్టుకోలేకపోయింది. వంట్లోని తడంతా కన్నీళ్ళై బయటికి వచ్చేలా ఏడ్చింది.

మంట!

ఆకలిమంట!!

దాంతో, 'చచ్చిపోతానేమో' అన్పించింది వనితకి.

నిజంగానే, ఈ ఆకలి బాధకన్నా... చావడం ఎంత హాయిగా ఉంటుంది???

◎ ◎ ◎ ◎ ◎ ◎

సాయంత్రం ఆరు దాటింది.

డబ్బులున్న పాసింజర్లొచ్చిన బ్రోతల్‌హౌస్‌లా కళకళలాడిపోతోందా వీధి. ఎవత్తినో ఉద్ధరించడానికి మల్లే జనంలో హడావిడి. పక్కనుండి పిలుస్తున్న వేశ్యల్ని కూడా పట్టించుకోనంత హడావిడి. షాపింగ్‌లకొచ్చిన వారూ, ఆఫీసులనుండొచ్చేవారూ ... రకరకాల మనుషులు. రంగు రంగుల బ్లౌజుల్లో, చీరల్లో, పాంట్లలో, షర్ట్‌లలో నాగరికత ఉట్టిపడ్తోంది. రోడ్ పక్కనే వాకిళ్ళలో గడపలకానుకుని పిలిచేవారిని చూడకుండా పరుగు.

నీరసంగా గుమ్మానికానుకుని నిలబడి ఉంది వనిత. ఒంట్లో నీరసం ఉన్నా, మొహానికి పౌడరు దట్టించింది. జడ దువ్వుకుని, ఉన్న చీరల్లోని రెండే మాసికలున్న చీరకట్టుకుంది. శరీరంలో నిస్సత్తువున్నా, మగాడు కనబడ్తే నవ్వుతోంది. ప్రొఫెషనల్ నవ్వు. ఉదయం నుండీ అన్నంలేని ఖాళీ గడుపు అమిత నీరసాన్నిస్తోంది. గదిలో డబ్బాలన్నీ వెదికి, మనీపర్స్‌లాటి చిన్న గుడ్డ సంచి శోధించి, దొరికిన రూపాయితో మధ్యాహ్నం బ్రెడ్ తిన్నది. తిన్న అరగంటకే తిరిగి ఆకలి విజృంభించింది. మానసిక, శారీరక బాధ నరనరాన్నీ పిండేస్తోంది.

గంట నుండి గడపలో నిలబడ్డా ఒక్కడూ రావడం లేదు. ఈ దేశంలో మగాళ్ళందరూ వెధవలైపోయారా?

తన గదికి ఎదురుగా, ఆ వీధిలోనే ఉంటున్న ఇంకొందరు వేశ్యలూ తనలాగే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ, తనంతటి ఘోర, నీచ పరిస్థితి వారికి లేదు. వారి మొగుళ్ళే వారిని ఆ రంగంలోకి దింపారు. దిగజారిన ఆడదానికన్నా, దిగజారిపోయిన మగాడు ఎంత ప్రమాదకరం? క్షణక్షణానికీ భరించలేని నీరసం ఆకలి రూపంలో ఆవరిస్తోందామెని.

పావుగంట తర్వాత ఆ వీధిలోకొచ్చారు నల్గురు పోలీసులు. తలా ఒక ఇంట్లో దూరబడ్డారు. ఏడు దాటకముందే నగరం కళ్ళూ, చెవులూ మూసుకుని నిద్రపోయింది. సాని కొంపలన్న పేరుతో పోలీసులూ, గూండాలూ వచ్చి డబ్బులు లాక్కుపోవడం, ఉచితంగా అనుభవించడం (కనీసం అరువు కూడా కాదు) వనితకి మామూలే. అందుకే మాట్లాడ లేదు. తను శీలాన్ని అమ్ముకుని సంపాదించిన డబ్బు లాక్కుపోతున్నా... ఏమీ చేయలేని పరిస్థితి— అంత కన్నా దారుణం అనుభవించి మరీ పోవడం. రెండు రకాలుగా నష్టం.

లోపలికి వచ్చిన అతను తలుపు మూసి ఇల్లంతా వెతికాడు. తన ఖాకీ జేబుల్లోలాగే ఇల్లంతా ఖాళీ. ఏమీ దొరకలేదు. "ఏమే! సంపాదించిందెక్కడ పెట్టావే? జాకెట్లోనా??" ముందు కొచ్చి మెడపై చేయివేసేడు.

"వద్దు..." అనబోయింది. నీరసంతో పూర్తి మాట రాలేదు. తనకున్నది ఇది ఒక్కటే జాకెట్. ఇది కూడా చిరిగిపోతే?

వెతికితే ఏమీ దొరకలేదు. అలవాటైన పోలీస్ బూతులు తిట్టి, వనితని మంచంపైకి తోసేసాడు. సాటి మనిషి దౌర్జన్యాన్ని పళ్ళబిగువున భరించింది వనిత. పావుగంట తర్వాత "మళ్ళీ నేవచ్చేసరికి యాభైరూపాయలిచ్చుకోవాల'ని హెచ్చరించి వెళ్ళాడు. ఈ దేశంలో వ్యభిచారంకన్నా నీచమైనవేవి లేవా? చట్టానికి కూడా వారంటే లోకువే!

మళ్ళీ ఏడుపు ఎగుసుకు వచ్చింది వనితకి. ఒళ్ళంతా నొప్పులు. శ్రమ మాత్రం మిగిలింది. శ్రమకు దగ్గ ఫలితం రాలేదు. కేపిటలిజాలు, కమ్యూనిజాలూ, సోషలిజాలూ, రాడికలిజమూ, పెరిస్ట్రోయికా, రెడ్‌టేపిజం, అరాచకం, దాదాగిరీ, కల్మశ రాజకీయాలూ... విద్యావిధానంలో బ్రతకడం ఎలాగో— నేడు ఏ మార్గం ద్వారా చెప్పారు???

బలవంతాన మంచంలో నుండి లేచి, మళ్ళీ పౌడర్ రాసుకుంది. వెధవది అది కూడా ఈసారికే అయిపోయింది. జుట్టూ, బొట్టూ, చీరకట్టూ సవరించుకుని గడపలోకి వచ్చింది. రాబోయే ముందు మంచినీళ్ళు త్రాగుతుంటే, చావాలని ఎప్పుడో తెచ్చుకున్న విషం సీసా కన్పించింది. ఈ ఆకలి బాధ పడేకన్నా, ఒక్కసారే దీన్ని తాగితే? అంతలోనే భయమేసింది. తాగిన తర్వాత తను చచ్చిపోతే???

నత్తుగ్లాస్‌తో మంచినీళ్ళు తాగి, తూలుతూ గడపలోకొచ్చింది. వేశ్యలకి పక్కింటివాళ్ళు చేబదులు ఇవ్వరు. చేబదులు మాట పాసింజరెరుగు. కనీసం మాట కూడా మాట్లాడరు. వేశ్యలకి కిరాణాషాపువాడు అరువివ్వడు. ఇది తెలిస్తే 'గృహిణులు' కొనడం మానేస్తారేమోనన్న భయం— కనీసం నాయకులు కూడా చేయూత నిస్తామనరు. అంటే, మెజారిటీ ఓట్లు పడవేమోనన్న జంకు. తన అసమర్థతతో తల్లిని బూతులు తిట్టేవాడు, ప్రమోషన్ కోసం పెళ్ళాన్ని ఆఫీసర్ల పక్కల్లో పడుకోబెట్టేవాడూ, తన స్వార్థం కోసం ఇంకొకర్ని మర్డర్ చేసేవాడూ, పదవికోసం దేశాన్ని తాకట్టు పెట్టేవాడూ... అంతా పెద్ద మనుషులే! దేశానికి కావాల్సినవారే!! ఒక్క వేశ్య సమాజానికి చీడ పురుగు!

రోడ్‌పై వెళ్ళేవాడు చూసినప్పుడల్లా నవ్వుతోంది వనిత. అది నవ్వుకాదు... పెదాలు కదల్చడం. నవ్వే ఓపిక, పిలిచే శక్తీ ఆమెకు లేవు. ఉన్న శక్తికాస్తా రక్షకభటుడు భక్షించాడు. ఒక్క కస్టమర్ వస్తే ఎంత బావుండు? పదిరూపాయలిచ్చినా చాలు. కనీసం అయిదు రూపాయలు ఇచ్చినా చాలు. వద్దు. డబ్బు కూడా వద్దు. కాస్త అన్నం... తన ఆకలి తీరేలా అన్నం పెడ్తే చాలు... సుఖం ఇవ్వడానికి సిద్ధం. ఏం? తనతో పడక ఆ మాత్రం ఖరీదు చేయదూ?

## తమిళంలో ఖుష్బూ హిట్టయ్యింది

తమిళంలో 'చిన్నతంబి' చిత్రం కుష్బూకి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తెచ్చిపెట్టింది. చిన్నతంబి సిల్వర్ జూబ్లీ ఫంక్షన్‌కి కుష్బూ కోసం వేలం వెర్రిగా వచ్చిన జనాన్ని పోలీస్ డిపార్ట్‌మెంట్ అదుపు వేయలేక పోయింది.



వచ్చే ఆలోచనలకన్నా వేగంగా వెళ్ళిపోతున్నారు జనాలు. ఇంకాస్త తీవ్రతలోకి వెళ్ళింది వనిత ప్రయత్నం. పైటని జార్చి తిరిగి వేసుకోవడం మొదలెట్టింది. కుచ్చిళ్ళు సర్దుకోసాగింది తన అనుభవాన్నంతా ఆకలికి పణంగా పెట్టి ప్రయత్నించింది. అయినా ఎవరూ పట్టించుకోడంలేదు. ఏడ్పు వరదలా వచ్చేస్తోందామెకి. వెక్కి వెక్కి ఏడవాలన్న కోరిక. ఏడ్చి, ఏడ్చి ప్రాణం పోవాలన్న కోరిక. కానీ ఎక్కడో, మిణుకు మిణుకుమంటున్న జీవన దీపం ఆమెని ఇంకా గడపలో నిలబెడ్తోంది. సమయం గడుస్తున్నకొలదీ.... నిశ్శక్తి పెరుగుతోంది. ఆకలి వేదనై... గుండెల్లో, కడుపులో, కళ్ళల్లో మండుతోంది. కడుపు వెన్నుకి అతుక్కుపోతూ ఉంది.

ఆకలి! ఆకలి! ఆకలి!

నరనరానా ఆకలి! శరీరాణువణువునా ఆకలి!

ఆలోచనలో ఆకలి!

చూపుల్లో ఆకలి!

కళ్ళల్లో ఆకలి! కడుపులో ఆకలి!

ప్రపంచమంతా ఆకలి మయం!!!

వస్తూ కన్పించిన పద్దెనిమిదేళ్ళ కుర్రవాడిని చూసి నవ్వింది వనిత. చిన్న జెర్కతిని, చూసీ చూడనట్టు చూసేడా కుర్రవాడు. ఎవరైనా చూస్తారేమోనన్న భయం. ప్రిస్టేజ్! ఇజ్జత్!

ఆశ పెరిగింది వనితలో — మత్తుగా చూస్తూ, పైట తీసి, వక్షోజాలు ఆ కుర్రాడి కళ్ళల్లో సూదులై గుచ్చుకుపోయేలా ఛాతి విరిచింది.

ఉక్కిరిబిక్కిరితో తబ్బిబ్బై, ఉద్విగ్నతతో నరాలు పొంగినా గబగబా అటూ ఇటూ చూసి పరిగెత్తినట్టు వెళ్ళిపోయ్యాడు. తన 'స్కూల్ సార్' కనబడగానే పారిపోయిన ఆ కుర్రాడికి, ఆ రాత్రి నిద్రపట్టలేదని ఆమెకి తెలియదు.

వెళ్ళిపోయిన కుర్రాడితో బాటే వనిత గదిలోకొచ్చింది. చిరాకు—కోపం—ఉక్రోషం—ఎవరిపైనో తెలియని కసి. ఈ రాత్రి ఏ మగాడికీ ఆడది అవసరం లేదా? కానీ, తనకు కావాలి. సుఖం కోసం కాదు. ఆకలి తీర్చుకోవడం కోసం. ఒక్కడు... ఒక్కడంటే ఒక్కడు కన్పడడేం? ఉదయం పూట బస్టాప్‌ల్లో, బస్సుల్లో, సినిమా థియేటర్లలో, మార్కెట్లలో, చౌరాస్తాల్లో, ఆఫీసుల్లో ఆడవారు కనబడితే చాలు... చొంగలు కార్చి, చొక్కాలు తడుపుకునే వాడెవడూ కనబడడేం?

ఎదుట కన్పించిన ఖాళీ పౌడర్ డబ్బా కసిగా విసిరేసింది. జుట్టు చెరుపుకుంది. పిడికిలి బిగించి గోడకు బాదింది. కాలితో... బలంగా కుండని తన్నింది.

వనిత లాగే బరస్ట్ అయిందది. నీళ్ళు గచ్చుపైకి జారాయి. కన్నీళ్ళు చెంపలపైకి జారాయి. ముక్కలైన ఆ కుండ ముక్కలు నీళ్ళలో తడిసి... రంగు వెలిసి... వనితలాగే శిథిలానికి దగ్గరై...

కడుపు రెండు చేతులతో నొక్కుకుంటూ మంచంలో కూలబడింది. ఆకలి! ఆకలి! కడుపు నిండా ఆకలి! ఏం చేస్తే తీరుతుంది? ఎవర్నడిగితే తీరుతుంది? పక్కింటి ఇల్లాలు తను కనబడ్తే తలుపేస్తుంది. ఆవిడ మొగుడు తన కలవాటు పడ్తాడేమోనన్న భయం. ఎదురింటి బామ్మకి తన మొహం చూస్తేనే అసహ్యం. వేశ్యలు మాత్రం మనుష్యులు కారా?

కడుపు, నోరు ఎండుకుపోతోంది. తాగడానికి నీళ్ళు కూడా లేవు. ఆశగా నేలపైకి చూసింది. గచ్చుపై పడిన తడి.... కడుపులో ఆకలి లాగే మెరుస్తోంది.

బయటికెళ్ళటానికి బలం లేదు. ఎవరినైనా పిలవడానికి కడుపులో శక్తి లేదు. రక్తం, నరాలూ, ఎముకలు... ఏవీ లేవు. ఒంట్లో ఉన్నదంతా ఆకలి— ఒళ్ళంతా గిర్రున తిరుగుతోంది. కళ్ళలో, కడుపులో జ్యోతులుంచినట్టు మంట. ఆకలి ఇంత బాధిస్తుందా? ఇన్ని హింసలు పెడ్తుందా? ప్లేటు బిరియానీ పెట్టి రాత్రంతా తనతో గడిపిన సుబ్బారావూ, తూలుతున్న తనను అనుభవించిన పోలీసూ...ఈ పాటికి హాయిగా పడుకుంటారు... పెళ్ళాం పక్కల్లో చోటు చేసుకుని, వాటేసుకుని మరీ!

ముందు గొంతు ఎండిపోకుండా నీళ్ళు త్రాగాలి.

కానీ నీళ్ళు లేవు. గది దాటి తను వెళ్ళాలి. ప్రాణం నిలుపుకోవాలంటే తప్పదు. మెల్లిగా లేచింది — పూర్తిగా లేవకముందే పడిపోయింది. మూలుగూ, ఆర్తనాదం... ఏవీ లేదు. నిశ్శబ్దం. భయంకర నిశ్శబ్దం.

నిశ్శబ్ద పోరాటం. పరిస్థితికీ... మనిషికీ—

ఆకలికీ... కడుపుకీ—

వేశ్యకీ... మృత్యువుకీ—

మెల్లిగా గోడవాసరా చేసుకుని నిలబడగలిగింది.

నాలుగడుగులు బలవంతాన వేసింది— ఇక లాభం లేదు తను కదలలేదు. చేతికి దొరికిందో సీసా. అందులో ఏదో ద్రవం మాత్రం ఉంది. చాలు! అదేమిటో ఆలోచించే ఓపిక తనకు లేదు. అది... ద్రవం అంతే! తాగాలి! ప్రాణాలు నిలుపుకోవాలి! గొంతు పూడుకుపోకుండా చూసుకోవాలి!

మూత తీసి, నోట్లో ఒంపుకుంది.

కడుపు భగ్గున మండినట్లైంది. అది... ద్రవం మింగిన ప్రయత్నానికి ఆకలి చేసిన ఆర్తనాదమా? నోట్లో తడిపడింది. అది... నీరు కావచ్చు... విస్కీ కావచ్చు... విషం కావచ్చు. నోరు తడిసింది. చాలు! తన గొంతు పూడుకుపోడం లేదు. కానీ... కడుపులో... ఆకలి! అబ్బా! చచ్చిపోయేంత ఆకలి! చంపేంత ఆకలి! తననుకున్నది తప్పు!

సెక్సు కాదు!

ఆకలి! యస్! ఆకలి!

"ఆకలే మనిషికి అన్నిటికన్నా భయంకరమైనది తట్టుకోలేనిది. దాన్ని మించింది లేదు. ఉండబోదు — ఉండదు. అదీ ముఖ్యంగా..

..,, వేశ్యల బ్రతుకుల్లో—"

చిన్నగా తూలింది వనిత శరీరం. కళ్ళకు చీకట్లు ఆవరించాయి. అదిగో! ఎవరో మగాడు వస్తున్నాడు. పాసింజరా? చేతిలో ఏమిటి? డబ్బా? ఏదో వాహనం పై వస్తున్నాడు. దున్నపోతా? ఏనుగా?

ఒళ్ళంతా తేలిపోతున్న భావన! ఒంట్లోంచి ఏదో తోడేస్తున్న అనుభూతి— ప్రాణమా? ఆకలా?

"అసలు వేశ్యలకి, హక్కులూ... చట్టాలూ... నైతిక సూత్రాలూ... లేవట్టే... ఆకలి కూడా లేకుంటే ఎంత బావుండు?

అదే, ఆమె ఆఖరి ఆలోచన—

'దబ్బు'మని క్రింద పడింది... వనిత శరీరం. అది... శాశ్వతంగా ఆకలికి దూరమైంది. ●

# తమిళంలో తెలుగుభేరి

'గీతాంజలి, ఉదయం, వైజయంతి ఐ.పి.యస్' చిత్రాల తర్వాత తమిళంలోకి అనువదించబడ్డ తెలుగు



చిత్రాలు బాక్సాఫీస్ వద్ద విజయభేరి మోగిస్తున్నాయి.

తమిళనాడు ప్రజలందరికీ నాగార్జున, డా: రాజశేఖర్ బాగా తెలిసిపోయారు. చిరంజీవి చిత్రం జగదేక వీరుడు— అతిలోకసుందరి, మరికొన్ని చిత్రాలు బాగానే ఆడాయి.

'కర్తవ్యం' తమిళంలో విడుదలయిన తరువాత విజయశాంతి పాప్యులారిటీ మరింత పెరిగింది. ఆమె చిత్రాలకు బిజినెస్ బ్రహ్మాండంగా జరుగుతోంది.